శ్రీ సంతానయోగ ఫలం శతకము

13357

శ్రీరస్తు.

శ్రీమత్త్రిపురసుందర్యైనమః.

శ్రీసంతానగోపాలశతకము.

ఇది శ్రీమద్ఘంటసాల వీరభద్రామాత్యాగ్రగణ్యునివలన

ప్రేరేపించబడి,

శ్రీమన్నందనందనపాదారవిందవందనాభిలాషమనీషావిశేషుండగు

శ్రీనందివాడ - సుబ్బరాయప్రధానునిచే

ప్రణీతంబయి

పండితప్రవరులవలన బరిష్కరింపబడి.

దామరాజు శివరామయ్యగారి

శ్రీమత్త్రిపురసుందరీముద్రాక్షరశాలయందు

ముద్రింపంబడెను.

ఏలూరు

[illegible] సంవత్సరము.

శుభమస్తు.

శ్రీసంతాన గోపాలస్వామి నేనమః

శ్రీశారదాంబాయైనమః

శ్రీ సంతానగోపాలశతకము.

సీ॥ శ్రీలలనామణీ శృంగారకుచగిరి। దుర్గసర్వాద్యక్షు తోయజాక్షు। నిరుపమానప్రభా నిర్మలతర హేమ। పరిధానధర మృదు వాక్యచతుర। సుకుమారనీలాంగ సుందరకందర్ప। శతకోటిసంకాశ జగదధీశ। పార్వణశశిసన్నిభవరస్మితాననకళా। కోమలముఖబింబగుణకదంబ॥ గీ॥ అఖిలమంగళసంప్రదాయైకశీల। కవిజనావళిపరిపాలగానలోల। రుచిరహేలాపురీఖేలఖచరజాల। సేవ్యసంతానగోపాలచిత్రలీల॥ సీ॥ వందనమయ్య గోవిందబంధురదయా। పాంగదోషస్త్రీప్రసంగసంగ। వందనమయ్య సద్వంశనాళాన్విత। హస్తపల్లవశుభాఖ్యప్రశస్త। వందనమయ్య శ్రీవత్ససమ్యగ్లసద్వక్షురాక్షసలోకశిక్షుదక్ష। వందనమయ్య సౌవర్ణరత్నోద్యద్భి। భూషమంజులభాషపుణ్యవేష। వందనంబయ్య కేశవవాసుదేవ। వందనంబయ్య వైకుంఠవరదనీకు॥ రు॥ ౨॥ సీ॥ సర్వేశవిద్యావిషయమందునల్పుడ। నజ్ఞానమునననల్పానుభవుడ। నఘదూరపుణ్యకార్యపరాఙ్ముఖుండనునతిదుష్కృతాధికగతిసుముఖుడ। పండితావనభవత్ప్రార్థనావిరతుండ। సతతనిందితకథారతియుతుండ। సర్వజ్ఞసజ్జనసాంగత్యరహితుండ। బహుకుజనస్నేహబలసహితుడ। నైననన్నాదరింపగదయ్య యిపుడు। శతకమొకటిరచియించి సన్నుతింతు॥ రు॥ ౩ ఏరూపునియమింతు నీరూపువర్ణింప। బహుళరూపముల చేబరగుదీవు। ఏజాడగనుగొందు నీజాడగన్నుల। సన్నిజాడలలోనసమరుదీవు। ఏకళనెన్నందు నీకళన్నుతియింప। నిఖిలకళలబూడనెగడెదీవు। ఏనామమొందుదు నీనామము జపింప। నఖిలనామముల చేనలరుదీవు। కానహరి సర్వపూర్ణుండవైనదిట్టువెంచనేలేరు నీశక్తినెవరుబుడమి॥ రు॥ ౪॥ నాప్రజ్ఞకొలదిగానందనందననిన్ను। నుతుల జేసెదగాని మతిని జేర్పు। నాకుదోచినరీతి నవనీతహారనిన్ను। సేవించెదనుగాని చిత్తగింపు। నాకున్నముచముతో నరవరస్తోత్రని। న్నర్చించెదనుగాని హ

శ్రీసంతాన గోపాలశతకము.

...డు। నాయోపికనుబట్టినయవిశాలానిన్ను। భజనస్వల్పెదగానిపరగ
...తాము పెంచినశుకవాక్యతతులుక్రియలు। తమకునానందములుగావెద్క
...లోన॥రు॥ ౫॥ సకలవిద్యలనేర్చి సభలబూజ్యుడుగాగ। నొనరించుచున్నట్టి
యొడెయడెవడు।సర్వాధికారినైయుర్విచంతయునేలు। నట్లుగాగావించునధి
కుడెవ్వడు। అక్షరస్వీకారమావంతయునులేక। నజ్ఞుగానుంచెడియధిపుడెవడు।
పొట్టకుబెట్టకబొత్తిగాగతిలేక। గష్టమొందించెడుకర్తయెవడు। అట్టిమహాని
యోమూర్తివీవగుదుకాదె। తవచరిత్రంబుచిత్రచిత్రంబుజగతి॥రు॥౬॥ ప్రాజ్ఞుల
నేకుప్రచురమావేదశా। స్త్రవిలోడనముమీదజర్చజేసి। సిద్ధాంతముగనిన్ను
సేవించిమించుట। నీయందుభక్తినిలుపుటయును దపకనొప్పగదగినట్టివిధుల
ని। వివరించిపల్కువివేకమండి। నాయుల్లమందుననమ్మిపూనికనీకు। నారాయ
ణాచ్యుతానందరూప। కలశపాథోధిశయనసద్గురుడవాహ।యనుచునేవేడియ
నుసరింతునుమురారి॥రు॥౭॥ ఘునఘనమోచితసుపరిమళయుక్తంబగు। మృదు
సుమంబుసుమంబుసదయహృదయ। తల్లజఫుల్లాబ్జసల్లలితానన। కలగృహాంబ
గృహంబుకామజనక। ప్రమదరాంచితకుముదబాంధవవదన్న। శర్వరిశర్వరీశ
ర్వమిత్ర। సతతమానితనియమితభవత్పూజార। తుడునరుండు నరుండు దుష్ట
హరణ। దాససముదాయ పారిజాతప్రసిద్ధ। నిత్యకళ్యాణగుణగణనిశ్చల
త్మ॥రు॥౮॥ భువిలోనజనులెల్లబుణ్యపాపంబుల। నెఱుగకలౌకికవృత్తియందు।
సంచరించుచుగడుసంసారమోహులై। ధనమునార్జించికృతార్థులగుచు। నర
యనహంభావమతిశయిల్లగదామె। యదినిదిజేసితిమనుచుదృప్తి। సొక్కుచుసో
లుచుసుఖమనుభవమగు। నెడలమత్తతనిన్ను నెంచలేక। నిడుములంబడువేళలేమి
డెనిభక్తి। నిన్నుదప్పకదలతురోనీలవర్ణ।రు॥౯॥ నిగమాంతసంచారనీలాంబుద
శరీర। నిఖిలలోకాధారనిర్వికార। కారుణ్యరసపూరదారుణరణవీర। చారుకౌ
స్తుభహార మేరుధీర। కలశాబ్ధిగంభీర కమలామనశ్చోర। కలితవిశ్వాకార కలు
షదూర।భక్తౌఘమందారభవ్యకీర్తివిహార। భంజితాసురశూరభయనివార।యని
నుచునిబ్భంగినీనామమనుదినంబు। స్మరణజేయుదునాత్మలో సరసహృదయ॥
రు॥౧౦॥ సకలచరాచరసమితిని బుట్టింతు। పెంతువుపోలియింతనంతశక్తి।సక
లంకమూర్తివై యణువునందుననుందు। వార్యసంవేద్యచాతుర్యయుక్తి।గారణం
బులకెల్లగారణంబయితట। స్థుడవుగానన్నిజూతువనురక్తి। నిర్మలాత్మానుభవ
న్నిజతేజమునుగాంచు। మనుజులకిడుదువు మహితముక్తి। దగుదువెన్నిటికైన
బన్నగశయాన। నీదుమహిమంబుదారంబునిత్యసత్య॥రు॥౧౧॥ ఫణ్నమజాబిల్లి

బాలిముద్దులుగుల్కఁ । మొగమునఁజిఱునవ్వు మొలకలెత్త । జిగురాకుఁజివిండు
చెల్వొప్పునఱచేత । వెన్నముద్దమఱింతవన్నెమీఱ । నెల్లఱకుల్లముల్వల్లఁబలికెదు
నాఁడు । తేటైనపలుకులఁదేనెలొలుకఁ । వలపులఁగలిగించి మెలఁబ్రాయమునమించు
చు । మేనిసింగారంబు మెఱయుచుండ । నందుమందిరమందు నానందమంద । సంచ
రించెడి నీసొగసెంచవశమె ॥ రు ॥ ౧౨ ॥ నుదుటఁగస్తూరిచేసు జ్వలంబగునట్లు ।
తీరుగాఁదిలకంబు దేలదిద్ది । రంగుమీఱినయట్టి రమ్యమౌహారంబట్టు । దుప్పటం
బాయొయ్యారమొప్ప వేసి । సర్వాంగమందున సౌరభాధికహారి । చందనంబింపు పెం
పొందనలఁది । నాసికాగ్రంబున నవమౌక్తికంబును । సొంపుసంపాదింపుచుండ
నుంచి । గొల్లచేడెలనడుమను గోర్కెమెలఁగి । తనరుసీహొయలెన్న శేషునకు
దరమె ॥ రు ॥ ౧౩ ॥ కాళిందితటమునఁగ్రాలుపావనమైన । బృందాటవిని నాలమంద
మేప । గోపడింభకులతో గూరిమినెఱపుచు । కర్తవ్యమనిబుద్ధిగణనఁజేర్చి । వా
రితోనాడుట వారితోఁబాడుట । వారిమన్నించుట వరుసవావి । కట్టుదిట్టములతో
గౌరవాధిక్యత వర్తించుటల యాదవరుసదల్ప । జోద్యమౌలీలలుగఁదోచు సుజన
వంద్య । యట్లుగాకున్న నీకేలనట్లుజరపు ॥ రు ॥ ౧౪ ॥ గోపికాంగనలోలిఁ నోపిక
లైనడిదేహ । పారవశ్యతగూడి చేరరాఁగ । దాపసోత్తముల హృత్తామరసంబు
లు । దత్తరపాటునదగి చెలింప । జెప్పఁగిప్పఁగరాని చెల్వుమై గెంగేల । మురళినితో
రైనసరళిఁబూని । రక్తిగట్టుచు జాలరాగప్రవాహిని । గాగహోయిగ సొక్కఁజేక
డుముచముస । నందజాతినిరాల్గరగందనర్చి । యుబ్బురంబుగ బాడుదుషహాశబా
సు ॥ రు ॥ ౧౫ ॥ అనుపమానంబైనయాస్యాంబుజంబున । గణనమైయధరోష్ఠమణి
సెలంగు । పీనమైరాజిల్లు పేరురస్థలమున । గణనఁగౌస్తుభమణి సెలంగు । వర్ణ
నీయంబగువామాంకసీమను । గణనసత్యాసతీమణి సెలంగు । సచ్చిదానందాతి
శయమౌభవన్మూర్తి । గణనీయతేజోద్యుమణి సెలంగు । బోల్పరత్నాలకుప్ప
పుణ్యాగణ్య । హాసజితకౌముదీభూసురార్చితాంఘ్రి ॥ రు ॥ ౧౬ ॥ సకలాఘవి
ధ్వస్తసమధికపూతయౌ । గంగనుబదమునఁగాంచినావు । నిర్మలచారిత్రనిర్జర
జ్యేష్ఠుడౌ । బ్రహ్మను నాభిఁబడసినావు । దీనజనావనా మీనకేతనుడైన । పం
చాస్త్రునెదఁగని ప్రబలినావు । ఇందీవరశ్యామ యీరేడు జగములు । సంకల్పమున
గల్గసల్పినావు । నెఱతనము నేర్పు నిపుణత నీకె కలవు । పరులకెవరికినివిలేవు పర
మపురుష ॥ రు ॥ ౧౭ ॥ తలచగా నుత్వదీయదర్శనలాభంబు । తగుధననిక్షేపమొ
గదొరుకుట । యరయత్వదీయకటాక్షప్రసారంబు । చెలువుగాగనకాభిషేక
మగుట । చర్చింపగ త్వదీయసామీప్యగమనాప్తి । వడుపునభాగ్యముల్వడినిబడు

ల్పాదయుహ స్తస్పర్శనసుఖంబు। డంబుమీఱగవికుంఠంబొరుగుట। శివదాసులాలోచనానుకూల।బుద్ధిశుద్ధిగనునుచుదురిద్ధచరిత॥ రు॥౧౮॥ పరపావననామభక్తాంబునిధిసోమ। జగదభిరామనిజంబుగాను। నెవరెన్నిగతులనునెన్ని భిన్నంబులౌ। మార్గములున్నానినమదినిగొనక। చిత్తంబునీపాదసేవసల్పుటయంద। బుద్ధినిన్నెప్పుడు బొగడుటంద। యంతరంగంబునిన్నర్చించువిధియంద । మనసనిశంబునీస్మరణయంద । యుండనేర్పాటుసేసితినోమహాత్మత్రాతవేవరయ్య నీకంటెధాతృతాత॥ రు॥ ౧౯॥ వాగీశ్వనోగివ్వబహుప్రవీణుడవౌచు। గన్పించుచుండగాగాంచలేక । నలరింపగనలింపనతిసమర్థుడవౌచుదేజరిల్లుచునుండదెలియలేక। రక్షించశిక్షించదక్షుండవీవౌచు । మించియుండగవిచారించలేక। బ్రతికింపబొలియింప చతురుండవీవౌచు। దనరుచునుండగాదలపలేక। నీవులేవంద్రుమహాయేమినీతిచెప్పుమ ।కొందరీలోకమునగలకుమతియుతులు॥ రు॥ ౨౦॥ సర్వకర్తవుసర్వశక్తుండవున్నతుం । డవనంతుడవుసదాశివుడవౌచు। చకచకద్యుతులీనుశాతకుంభమయాంబ। రంబుతటిత్ప్రకాశంబుగాగ। గర్జామృతంబుగాగడునొప్పుమురళీర। వంబుగర్జనఘోషణంబుగాగ। గనుదమ్ములను జారుకారుణ్యామకరంద। లలితధారలుసలిలములుగాగ । నీవనెడివర్షకాబ్దంబునెమ్మిమెఱయ। భక్తులనుచాతకంబులుబ్రతుకజగతి॥రు॥౨౧॥ శివుడునావిధినాశచీనాథుడనగను। ననలుండనగవికర్తనుడనాగ।నేణచిహ్నుండునానినతనూజుండునా। వరుణుండునాగనునరుడునాగ। వాల్మీకినాగనువ్యాసుండుహాగను। నారదుండనగసనకుడనంగ । గపిలుండునాగను గశ్యపుడనగను। దక్షుండునాగనుదార్ఘ్యుడనగ। నీవకాకమతెవ్వరేనిగమవేద్య। యీవుకానిదిలవమైన నిలనులేదు॥ రు॥ ౨౨॥ కాశీప్రయాగాదిఘనయాత్రలకునేగ। ముందుకాలిడు రందందుదిరగ। దిరిగినానాశ్రమత్రెంపు పెంపునబొంది। చనుదురుతీర్థంబులనుమునుంగ। మునిగిసంధ్యలవార్చి। ముక్కుమూయుచునడా।కొడిమీఱుపరు కొంతగుడికినడవ । నడిచియచ్చటిమర్త్యులెడమీకనుక్కుదొం। దరబడుదురుగదేవరనుజూడ। జూడనేలేరుతుదకష్టచోద్యమయ్య। ఇన్నిపాటులువడనొప్పి నిన్నెఱుగరు॥ రు॥ ౨౩॥

నీపదాబ్జంబులనిరతంబుపూజించు। వాడెపోయోగ్యుండువసుధలోన। నీపురాణంబులనిరతమాలించెడి। వాడెపోసరసుండువసుధలోన। నీనిజభక్తులనిరతంబుమన్నించు। వాడెపోగణ్యుండువసుధలోన। నీమూర్తిమంతంబునిరతంబువీక్షించు। వాడెపోధన్యుండువసుధలోన। వేయునేటికినీదివ్యవిమలసేవ। కన్న

వేంబులఫలంబుసున్నసుమ్ము॥రు॥౨౮॥ ఎందెందు వెదకినసందం జెయుచేలు దేవింద్ర నామమె సాక్షిజిష్ణువంద్య। అన్నికార్యంబులకాధారుడవనంగ। గృష్ణ। సింతక సాక్షికీర్తిసాంద్ర। క్షయమెన్నటికిలేక గ్రాలుచుండువనన। చ్యుతనామ. ౩౮॥ క్షిసుందరాంగ। తల్లిదండ్రులులేకదగగబుట్టితినాస్వ। భూనామమేసాక్షి నీను। జగశయన। దాసులకుముక్తినిడుదువుచాసిమీఱ। ననగనుముకుందనామమే గునుసాక్షి॥రు॥౨౯॥ జయజయవృష్ణివంశకలశాంబుధిచంద్ర। జయజయ లాక్షసఖయుపేంద్ర। జయజయరాధికాసరసిజాననజార। జయజయకేశ భయవిదూర। జయజయయూశ్వరీ సన్నుతామలనామ। జయజయయోగి హృజ్జలజధామ। జయజయలోకరక్షారతీఖగవాహ। జయజయసంగీతసార గాహ। యంచునశ్రాంతమునుసనకాదులెపుడు। సంతసంబుననిన్నుగ్గడింతురస్య॥రు॥౨౬॥ పలుమాటలాడకబహుసాధుగానున్న। వ్యర్థుడందురుగదావాదేవ। పెకుపలుకులువల్కి పేలవంబుగనున్న। సమితభాషియటంద్రుకమల మైన। అట్టెడంబములేకనడకువగానున్న। వెట్టివాడనుదురువిశ్వరూప। నీటు గోటుతోనివ్వటిల్లుచునున్న। గర్వియందురుగదానిర్వికార। ఏమియనుకొన్ననుకొననిమ్ము దేవ। నీదుకృపయున్నలక్ష్యంబులేదుకాదె॥రు॥౨౯॥

కుపితచిత్తంబులగొందఱీక్షితియందు। బయికిముఖస్తుతిభాషణములభావించుచునులోనబాపిష్ఠిమతమున। నోగుసేయగజాలనుత్సహించి। పడుపాట్లన్నియుబడుదురుదుర్మార్గ। మకటయేమనిచెప్పనగునుశౌరి। అందువల్లనువాదగుస్వభావంబెల్ల। వెల్లడియగుగాకవేరుగలదె। పైనగంపంతకన్నిడిభక్తజనుల। నేలుచుంటివియూపదలేలవచ్చు॥ రు॥౨౭॥ అతిమధురంబులైయానందదములైన। యుష్మత్కృతులుపాడుచుండనాని। చెవులారవినలేకస్థిరముగాదోచెప। చపలమనీషతోజావళీలు। దంగమ్మపాటలుదగుతిల్లిలానలు। నాగస్వరంబుబాగుమీఱ। వచ్చునాదయజేసిహెచ్చరికనుబాడు। డందురుత్సాహంబునోం శ్రీశ। చెనటిమూర్ఖులునీనామసిద్ధసార। పానరుచిసేవెఱుంగుదురోనరాప్త॥రు॥౨౬॥ పాహిమాంపాండవపక్షకౌస్తుభవక్ష। పుండరీకాక్షవేదండరక్ష। పాహిమాంఘరధీరపాపతిమిరసూర। సచ్చిదాకారప్రచండశూర। పాహిమాంగుణజాలపరమకృపాలోల। సౌవర్ణమృదుచేలసరసశీల। పాహిమాంబుధగీత పద్మజాండవ్రాత। భరితగర్భోపేతబ్రహ్మతాత। పాహిమాంకేశవాముదం దేహి దేహి। వరదశరణంత్వమేవమేవనధిశాయి॥రు॥౩౦॥ నినువినాయొఱులనునేనెరిగొల్వను। దేవదేవుడవనితేటపడగ। నీనామమునకన్న నేనేదిస్మరి

నరకంబనిచాలదరవబడగ। నీపదార్చనతప్పనేనేదిచేయను। విధికృతం
బనుకథితమగుట। నీదుచింతనమానినేనేదితలచను। నఖిలసౌఖ్యప్రదంబనగ
స్మి। నాదువాంఛలనేరీతిసాదరమున। దీర్చెదవొయాశ్రయించెదదివ్యరూప॥
రు॥ ౩౧॥

శాంతచిత్తుండును సదమలగుణగణుం। డసమానధీయుతుండనఘమూ
ర్తి। విద్యాప్రవీణుండుహృద్య శబ్దవిదుండు। నీతికోవిదుడునుపూతచరిత్రు। డ
గుకవిసత్తముడవనీసుకడకేగి। మర్యాదబడయకమఱలివచ్చు। నట్టివికృతజా
డ్యమూతేనిదేగాని। యధికుండుగాడెమహాత్ముడతడు। మానికంబంధుచేనవ
మానితంబు। గాగబోవునెదానికిఘనముచెపుము॥ రు॥ ౩౨॥ ఉద్యోగియానొ
కానొకకాపురుషుడట్టె। విస్తారముగపిల్లవీగుచుండు। నధికారజనితగర్వాంధ
కారంబున। గన్నునుమిన్నునుగాంచలేడు। సాధుండువచ్చినజక్కగామాటా
డ। నేరడుతనదగునీచవృత్తి। కొలదినతిశయంబు గొల్లగాజూపించు। జెప్పిన
పలుకులజెవినినిడడు। గొప్పయనితలచునునదిగొప్పగాదు। సహ్యముగదోశ
గలదెయసహ్యవృత్తి॥ రు॥ ౩౩॥ శిరమునందునదాల్చుశిఖిపింఛమెన్నగా।సుందర
రంబైయొప్పుజూడనల్పు। గళమునధరియించుతులసీ దళంబుల। దామంబుకాం
తమైతనరునల్పు। సొగసూనుముద్దులనగు మొగంబునవ్రేలు। భ్రమరకుంతలము
ములుపరగునల్పు। హరినీలమునుగేరుచందమైరాజిల్లు। సౌకుమార్యాంగంబు
చాలనల్పు। నలుపనేకగతులభూషణంబులైన। కతననల్లనిసామినాగణనగం
దు॥ రు॥ ౩౪॥

చక్రంబుజేబూనశక్రవందితపాద। యాశ్రితారాతులనణచగాదె।సిరి
నెదధరియించగరుణారససముద్ర। భక్తదారిద్ర్యముల్బాపగాదె। శాంతా
కృతినిబొందసకలాగమస్తోత్ర।దీనులభయమునుదీర్చగాదె। దండిదేవుడవౌటనైదు
త్యాటవీవహ్ని।మంచివారలనురక్షించగాదె।యిట్టిసరసతనీయందగుట్టుమీఱ।
తెలుసుకోలేరుమూఢులు భళియహహహా॥ రు॥ ౩౫॥ కాళియమర్దనాకంస
నిషూదనా। కరుణావిలోకనాశరణుశరణు। రఢితోరగాశనాబుధదుఃఖనాశ
నా। సరసిజలోచనా శరణుశరణు। శ్రీవత్సలాంఛనాశ్రితజనావనా। ఉర
గారికేతనాశరణుశరణు। విశ్వసమ్మోహనావిమతనిరాసనా। దురితవిమో
చనాశరణుశరణు। హరిహృషీకేశకేశవశరణుశరణు। దరహసన్ముఖశశిబిం
బశరణుశరణు॥ రు॥ ౩౬॥ మకరసంప్రాప్తసమ్యగ్బాధమాన్పగా। కరియూథ
పతియేమికానుకిచ్చె। జనకకృతోరుదండనలనుదొలగించ। ప్రహ్లాదుడేపాటి

బహుమతులిడె। సకలవై భవజిష్ణుసంకాశునొనరించ। విప్రకులుచేలుదేవిందు
సేసె। లంకాపురీరాజ్యలబ్ధుగాగావింప। గనవిభీషణుడేమికట్టిపెట్టె। నింతకు
నునిన్నుమన్ననసేవచుదలచు। వానిపైనుంతుచాతుర్యభావపటిమ॥ రు॥ ౩౭॥

తెల్లవారగలేచి తెలియనందరికిని। చెరువులోస్నానంబు జేయలేను।
ఒంటికాలినినిల్చి యొనరబింకేముతోడ। నూపిరిబిగబట్టియుండలేను। దినమం
తన్నంబుదినుటసున్నసుబట్టి। మించిడంబముసవర్తించలేను। పలుమారుయ
త్నించి బహుపటాటోపంబు। కొలదిగాబిడిగంటగొట్టలేను। నేనుజేసెడిదొ
కటిలేసీదుపూజ। యుల్లముల్లాసమును బొందియుల్లసిల్ల॥ రు॥ ౩౮॥ అష్టవి
ధంబులౌకష్టముల్వడియొకటి। యంగనబెండ్లియాడంగనదియు। బతియౌవనం
బుననతులితగతిసౌఖ్య। ములననివ్వగదానుగులుకుచుండి। కర్మవశంబునగడు
నిడుమలువచ్చు। వేళజేరగరాదువికటముగను। ప్రారబ్ధమునను నాపాలిటిమృ
త్యువై। వీడున్నవాడనివిసికిత్తిట్టు। నిదియొకద్ధతిసుమ్మిదారేషణమున। నేమి
సౌభాగ్యమున్నదో యెఱుగవలయు॥ రు॥ ౩౯॥

రతిగూడిరమణిసిరమణుండు రేతస్సు। వదిలియప్పటినుండివాంఛమీఱ।
నవిమందఖండమైయండమైపిండమై। నవమాసములకుశిశువుగమారు। నంతసం
తోషాన్వితాత్ముండుదానయి। పడతివల్లసుసుతుబడసివాని। ప్రేమప్రాణముప
ట్లు। బెంచితాజావంగ। గడకుమాయయ్యేమి విడిమడియుడె। నేమిబాగును
జేసెసన్నేర్పడంగ। నంచువాడెంచు పుత్రేషణమునఫలము॥ రు॥ ౪౦॥

దేశదేశంబులదిరిగినానాశ్రమో। పేతుడైయుద్యోగభేషజమున। గాని
మతెన్నెన్నిగణ్యావృత్తులగాని। యార్జించివిత్తమత్యాశచేత। నొకనిమనస్ఫూర్తి
నూర్జితంబుగబిల్చి। దానమీసేరదుతనకుదాన। యనుభవించగనులేడట్టిహీనుధ
నంబు। కొంతచోరులపాలుకొంతభూపు। పాలుగాదగుదనకేమిప్రాప్తిలేదు।
ఇట్టిదేయాథనేషణంబిలనునిజము॥ రు॥ ౪౧॥

చారుగేహములున్నసారమాన్యములున్న। చీనాంబరములున్నచిత్రచిత్ర। మా
ణిక్యగాణిక్యమదగజాదికమున్న। సతుకుటుంబినియున్నసరసులైన। బంధుసం
ఘంబున్నబరమధీమంతులౌ। సుతులుభార్యలుభృత్యులుతలుచున్న। దాసదాసీజ
నుల్బానురంబుగనున్న। బొల్పుగాబాలించభూమియున్న। భవదనుగ్రహమున
గల్గవలయునన్ని। పోవునప్పుడువెంటరావేవికాని॥ రు॥ ౪౨॥ దేవకీవరపుత్రదీనో
పవనచైత్ర। యండజరాట్పత్రయబ్జనేత్ర। కపటనాటకసూత్రకైలాసపతిమి
త్ర। వనదసన్నిభగాత్రఘనచరిత్ర। వృజినగుల్మలవిత్రసుజనాంబురుహమిత్ర

మానిసంస్తుతిపాత్రమాకళత్ర। ధైర్యకాంచనగోత్రతల్పితాక్షశ్రోత్ర। అధికపవిత్రదివాతపత్ర। అనువిపశ్చిద్విచిత్రవాక్యమణిమాల। నీకెతగియుండిమెఱయునోనిగమవేద్య॥రు॥౪౩॥ గండంబులెల్లనుగడచియీక్షితిలోన। దీర్ఘాయువునుగల్గి తేలినైన। దేహమందుననేమి తెవులులేకుండుచు। నారోగ్యవంతుడైయలరినైన। సకలశాస్త్రములను జదివిప్రవీణుడై। ప్రఖ్యాతినొందుచుబ్రబలినైన। ప్రసవబాణునిబోలిమిసమిసలాడెడి। తనుకాంతిగుల్కుచుదనరినైన। ధనములేకుండిమనుజుడుఘనుడుగాడు। హీనుడైననుగణ్యుడౌదానివలన॥ రు॥ ౪౪॥

శ్రీదేవిసతతంబుశృంగారలీలచే। నురమునందుననుండెమురువుసూప। విశ్వంభరాదేవివితతోపచారను। ల్లాయలుగాజేయుచునుల్లసిల్ల। నొనరనీలాదేవియొప్పుగా గప్రపు। విడియంపుమడుపులనిడుచునుండ। ముద్దియలిరువంకముద్దులుగుల్కుచు। వెలయగాసురటీలువీచుచుండ। హారహారులువాగ్వ్రాదు లౌసురలుగొలువ। నందమొందుచు వైకుంఠమందునుందు॥రు॥౪౫॥ మోహనాంగి నీదుమోవియానగనీవె। మేలుతేనియలుండగ్రోలగాదె। చందనగంధినీ స్తనములానగనీవె। పూలచెండులంచేత బూనగాదె। మంజులగాత్రినీమాటలువిననీవె। యమృతసారంబున్నలరగాదె। క్రాల్గంటినీమోముగనబడనీయవే। యాదర్శనముజూడనగునుగాదె। యనుచునిబ్బంగివల్లవాంగనలతోడ చతురవచనంబులాడుచుసంతసింతు॥ రు॥ ౪౬॥ చకోరమోహిచుకునకనోకోను। నెదురుగావచ్చియోమృదులవాణి। చెక్కుటద్దములుకచిక్కుమనంగదం। తక్షతలనుజేసెదంతిగమన। కుచకుంభములమీదగోనగోరులుంచెను। కంచుకంబూడిచిచంచలాక్షి! ఆజానుబాహులనాలింగనముసేసె। గాఢంబుగానన్నుకంబుకంఠి। అంచునీచేతలలగొల్లమించుబోండ్లు। చెప్పుకొనుచుందురీతీరుచిత్రముగను॥ రు॥ ౪౭॥ అతిదీనతనునిన్నుబతిమాలుకొన్ననీ। గతినన్నునుంచనీమతికినచ్చె। శిష్టరక్షణప్రముకిట దృష్టినీయందుంచ। గష్టంబులివ్వనీకిష్టమయ్యె। దాక్షిణ్యనిధినిన్నపేక్షగొల్చుచునుండ। గక్షనొంచగనీకుదీక్షవుట్టె। నికరంబుగానిన్ను నెక్కువప్రార్థించ। జిక్కులనిడనీకుమక్కువయ్యె। నహహానీమానసంబేమొయబ్జనాభ। కఱుగదయ్యెను గదయెంతకఠినమయ్య॥ రు॥ ౪౮॥

వెన్నెలపులుగెన్నివీక్షించినసువాటి। నెల్లనుమానిజాబిల్లిజేరు। షట్పదంబెన్నెన్నిచవిగాంచిననుగాని। యబ్జవసతిలాభమందజూచు। జక్కవయెచ్చోటసంచరించినగాని। నీరజాప్తునిపొందు గోరివచ్చు। కోకిలవివిధమాకుజచయంబెకేకికి। తియ్యమావినిప్రేమదెలుసుకొనును। నక్లైనామనమితరుల

కుందుజోరిన। నీవెదిక్కనిచెచ్చెరనిన్నె చేరు॥ రు॥ ౧౯॥ రుక్మిణీహృదయసరో
రుహామధుపమా। ఉపమానరహితరణోగ్రమూర్తి। మూర్తిత్రయోత్తమము
ఖ్యసత్యాకార। కారణకారణ ప్రకాశ। కాశమందారేందు ఘనకీర్తిసం
చార। చారణనుతవిశేషప్రభావ। భావజజనకశుభప్రశస్తగుణాబ్ధి। అబ్ధిజనిత
కౌస్తుభాచ్ఛహార। హారహీరాదిరత్నసదమలభూష। భూషితాంగవిరాజిత
పుణ్యవేష॥ రు॥ ౨౦॥ సర్వసుపర్వకాంచనమౌళిమాణిక్య। చయపరిశోభితచ
రణయుగళ। మంగళదేవతామందరపీనవిశాలలసద్యురస్థలసనాథ। వాఙ్నాథ
జనిసంభవపరమకారణ। గౌతమసూనాభిపుల్లకంజ। సతుకంజరాధీశశత్రుసం
హారశక్తి। సంయుతప్రజ్వలచ్చక్రహస్త। హస్తమంజులపల్లవంబానమేను। ని
మిరినన్నేలుకోనవు నాసేరమేమొ॥ రు॥ ౨౧॥

హాముగ్ధమందహాసాభిరామముఖాబ్జ। హావిలసత్ప్రవాళాధరోష్ఠి। హామ
త్తకుంభికుంభాంచితస్తనకుంభ। హానవదర్పణోద్యత్కపోల। హాసల్లలితకుంద
భాసితసితదంత। హాయతిసూక్ష్మసంచాస్యమధ్య। హానీలశక్రనీలాభకచకదంబ।
హాపద్మసత్సౌరభాస్వితాంగి। అనుచుధీరవరేణ్యుడైనను గలంగి। మోహవశు
డయివర్ణించుము చితభళిర॥ రు॥ ౨౨। మల్లెమొగ్గలడాలుడుల్ల జేయగజాలు।
పలుచిప్పలుకదురని మెంచమించి। నిర్మలశారదనీరదంబనజను। కోమలగాత్రి
నాకొమరుమిగిలి। తారకారుచ్యమైతనరారు నెమ్మోము। సతకళానిధియన
జాలమీఱి। చంద్రికాభంబైన సాంద్రచ్ఛవినిగేరు హాసంబువన్నెయానన గనొ
ప్పి। నీదుకీర్తిసతీమణినింగిముట్టి। దిక్కులనుస్వచ్ఛతను బూనుజక్కగాను॥ రు॥
౨౩॥ మనమనీవను మానమునను గుందగనేల। నుడివెదనేనొకనుడుగువినుము।
పుట్టుటభూమిపై గిట్టుటకేయను। సిద్ధాంతమున్నది సిద్ధమగుచు। దివ్వెయుం
డగనిల్లుచెలివితో యత్నించి। చక్కబెట్టగనోపు సంభ్రమమున। బొందిలోనూ
పిరిబొందయుండంగనే। యజ్ఞేశునక్షరునధికువిష్ణు। పాదములనాశ్ర యింపుమహా
భవ్యమగును। సందియము లేదటంచు హెచ్చరికసేతు॥ రు॥ ౨౪॥

గోవర్ధనంబెత్తిగోపులగాచుచో। భవదీయశక్తిమేర్పాటుగాదె। కా
నలోగ్రమ్మిన కార్చిచ్చుమ్రింగుచో। భవదీయత్రాణమేర్పాటుగాదె। శైశవ
క్రీడచేశకటంబుగూల్చుచో। భవదీయద్రఢిమమేర్పాటుగాదె। పొత్తిళ్ళలోనుం
డి పూతకిజంపుచో। భవదీయమహిమమేర్పాటుగాదె। దండిదేవుడవాదునా
తండ్రినీదు। కరుణనాపైని రానిమ్ముకడురయమున॥ రు॥ ౨౫॥ శ్రీవత్సనుతుడ
యుశ్రీవత్సలాంఛనం। బగుగదనీకునవ్వకరూప। విధుడవై యుండియువిధు

ఘుడాకస్నుగాఁ। గలవాడవగుదుగాకంధిశయన। ఈశ్వరాప్తుడవయ్యునీశ్వరుం డవఖిలం। బునకునైతివిగడా పూతచరిత। ధరకుభర్తవునయ్యు ధరనుదాల్చిన వాడ। వనదగియుందుగావనజనేత్ర। ఎంతచాతుర్యముగ నైన వింతవింత। పద్ధతులనలరజెల్లుదు భక్తసులభ॥ రు॥ ౫౬॥ ఎన్నెన్నిదోసగులు హెచ్చువచ్చిన వెంట।వంటిప్రేమాతిశయంబుతోడ।స్నేహబాంధవ్యముల్చెలువుగా దెలియంగ। గొండలధిదురంబుగొట్టుమాడిరి। వాటినన్నిటిని నివారణగావించి। భయమెల్లనుదీర్చి ప్రాకటముగ। నెల్లకార్యంబుల గొల్లగాజయమిచ్చి। యేరీతినిగిరీటినేలినావొ। యట్లునీనిజదాసుని పట్లనుండి। యేలుకొనుదని బిరుదువహించినావు॥ రు॥ ౫౭॥ కుండలములబెట్టి మెండుగాయజ్ఞాది। క్రతువులుసేయగారతిగలిగిన। నైష్ఠికులన బడనాటెంబుగానుని। భూతిరుద్రాక్షలబొందుగనిన। నాచారులను కొనునట్లుగాదడబడ।నడుగులనాచాచియిడినడిచిన। కర్మిష్ఠులనుకొనగడకగుశాశ్వత। సమిధలగూర్చుసత్సాహులైన । నిన్నుమెలకువ సేవించినీదుభక్తి। సలుపకున్నను రాణించగలదెధాత్రి॥ రు॥ ౫౮॥

ఒకొక్క మానవుండొకొక్క విషయమైవాదించు నెడలలోవరుస దప్పి। తప్పదోవనుబోవ తత్క్షణంబెదుటను । న్నట్టియోగ్యాదెవ్వడైనగాని। యదిగాదుసుమ్మిదియని వాస్తవంబును । దెలిపినప్పటికిని దెలియలేక। బూకరించుచు వానిబుద్ధిపూర్వకముగా। నొప్పుకొనంగ దానోపలేడు। తెలుపవచ్చును దెలిసిన దెలియకున్న। దెలిసియును దెలియకున్నను దెలుపవశమె॥రు॥౫౯॥సతతంబునను కూలవతిగా బ్రవర్తిల్లి। యొప్పునేర్పునమించి యుల్లసిల్లి। ననిశంబునీక్షించనలరుతో సమమైన। విమలగాత్రంబున వెలయుచుండు। మహనీయపండితమాన్యసమ్మతబుద్ధి। కుశలతజకొగా గుదురుగల్గి। సుగుణసంపత్తి చేసురుచిరంబై యొప్పు। సత్స్వభావంబున జాలమెఱయు । నట్టిసతిబోంది పతిగ్రాలు నవనిలోన। మణినిగూడుచునలరు కంకణముబోలి॥ రు॥ ౬౦॥ నీదర్శనముదుష్టనిర్జరారాతుల। కురుతరంబుగ భయంకరముసుమ్ము।నీదర్శనంబల్లయాదితేయులకెల్ల। సురచిరంబుగ సుఖకర్తముసుమ్ము। నీదర్శనముమానిని చయంబులకుగడు। గురిమీఱగను శుభకరముసుమ్ము। నీదర్శనంబెంచని జదాసజనులకు। కనకమైతోచు శ్రీకర్తముసుమ్ము। నాకుకామితఫలద మానందతనయ । నీదుదర్శనప్రాప్తంబునిక్కముగను॥ రు॥ ౬౧॥ మాయింఢ్లలోజేరి మాయలమూరినై।దనిసుగ్ధనవనీతతస్కరణను। గావించిమమ్ముల గడుబాములనుబెట్టు । చూడుయశోదనీసుతునిదుడుకు। తనముసెప్పగాదరములుగావని । గొల్లచేడియలె

ల్లఁగుయ్యోడంగ। జాలిజెందుచునట్లు సలుపకుండగనుండు। గవ్వపుత్రాటిచేఁగ ట్టెగాదె। నిన్నులూఖలముననా పెనీలదేహ। తలచనేర్తురెముగ్ధలు తవమహి మము॥ రు॥ ౬౨॥ చిందంపుటందంబునొందు గళమువాని। నవకుందసద్రదనము లవానిలలితదర్పణకపోలములనుగలవాని। పల్లవారుణపదద్వయమువాని। చీక టివిరియుంగనుచెలువుగానగువాని। మృదులభాషణసుధమెలగువాని। ఫుల్లాబ్జలో చనములను గల్గినవాని। హరినీలతుల్యదేహంబువాని। నినురసజ్ఞవిశేషప్రజ్ఞను వహించి। యెపుడుగీర్తించదానిని హెచ్చరింతు॥ రు॥ ౬౩॥

శంఖచక్రగదాసిశార్ఙ్గములకరముల। నైదుకైదువులుగానమరబూ ని। యకలంకమణిదీప్తులడపకర్ణంబుల। మకరకుండలముల మమతనుంచి। వెడ దరోమ్మునగాంచి విబ్బుపీగుచుగుబుర। వైజయంతీమాలవన్నెదాల్చి। కటిసీమ నురువుగాగమనీయమాపీత। కౌశేయవాసంబుగ్రాలగట్టి। తలపజకరనిమూ ర్తిమంతమునలోక। కృత్రఫలనుదీర్చు ప్రభుడవైకీర్తివడయు॥ రు॥ ౬౪॥ వీనులు న్నందుకు విడవకుండగనీక। ధానుకచేవిఁ పదలచడేని। కరములున్నందుకుకడ కతోసత్సుమం। బులదెచ్చితవపూజసలుపడేని।జిహ్వయున్నందుకుచెలువుమైనీ కృతు। ల్గానంబుసేయగాబూనడేని। కన్నులున్నందుకు చెన్నగానినజూచి డెందంబుననుహర్షమొందడేని। యకటమనుజులవాడెన్నసవనిమాత్రు। గర్భ కలశాబ్ధిబాడమినగరళసముడె॥ రు॥ ౬౫॥

బహుళవిపత్పరంపరులనుమేఘాళి। కనిలసామ్యంబుగానలరుచుండి।విపు లభయారణ్యవీధికిదావాన। లాకారసాదృశ్యమమరగాంచి। దుస్సహంబగున ట్టిదుఃఖాచలశ్రేణి। కుసుకులిశంబునావరలమీఱి। ఘనతరకిల్బిషాంబుధికిదంచి గా। పోతమర్యాదచేబొల్పమించి। భక్తమనములరంజింతుపరమపురుష। చా పుదేనీదుసరసత బలుకదరమె॥రు॥ ౬౬॥ మకరాస్యగహ్వరమందున్నమణినైన। దగబెకలించిపొందంగవచ్చు। చలదూర్మికాచయసహితమౌసాధోధి। ధైర్యం బుచేమించిదాటవచ్చు। నుత్తమాంగంబునహత్తియుండగబూవు। దండగాన హినైనదాల్చవచ్చు। యెం[illegible]చిభువినెల్లనూత్నంబునాజెల్ల। కుందేటికొమ్ము ను బొందవచ్చు। మూర్ఖజనచిత్తమేరికిముదముతోడ। జకరజేయంగశక్యమో పకరరౌత॥ రు॥ ౬౭॥ అచ్చరాలేమైనవచ్చునాయనకొన్న। నవివచేబట్టయును రావువిరళముగ। మాటలేమైననుసేటగావచ్చునా। యనుకొన్నదోస్సులేవినగవ చ్చు।పెద్దలకడనున్నపెంపుగలదటన్న। నునికికూగలతోడగనగనగను। బుద్ధియే మైననుసుద్దమాయనుకొన్న।జడిమకాకరిముసంశయములేదు। ఇట్టినాదౌరశా

స్తాత్రిబ్ధినీచబూను। గాంచనక్రీడదేవలోకంబదేడ॥ రు॥౭౮॥ వరపతివ్రత గాని పతిమీదరతివేళ। సరసపుటల్క చేబరగునట్లు। కొందరికిని తమకోనురుల నేడ్పించ। గానిముద్దులు రావుకనగనట్లు। చరియింతునాయెడజలమేలనోసామి। యుల్లమందుననమ్మియుందునిన్నే। శరణన్నగానినాసరసజేరవదేమి। బిరుదు కులోపంబుపెలుచరాదె। తలచగాననుబోలు నాదార్లవల్లి। నీవుబంగారు కొండగానెంచబడుదు॥ రు॥౭౯॥ విటపుంగవులనుగౌగిటజేర్చివారిని। వలపించు యత్నించుబలువిధముల। నింపుగా సొంపుగానెలమినమ్మితమొలుక। కందువ మాటలబొందుపఱచు। కానిసత్రీమనుగణికచూపించక। ధనముగూర్చుటయుం దెమనముగల్గు। నాతీరెవ్వష్టినివ్యవహారములమీద। లోకమందుననుంచిజోకమీఱ। దనదు యావన్మనస్సును దగనయుండు। నీకునర్పించవలె జుమ్మినేర్పు మెఱయ॥ రు॥౮౦॥ ఏమైనగానిమ్ముఏమాననీయాన। నీపైనగురియుంతుచాపధార। ఎవ రైనగానిమ్ముఏనాడునేవేడు। కౌనభాడు నినుదప్పకుధరధారి। ఏమైనరానిమ్ము ఏకాలమునుజాల। సుఖలీలనినుగొల్తుసుందరాంగ। ఏమైనసరేసుమ్ము ఏమోద మునవాంద। మాలమీదనినె యెంతుమూలపురుష। తల్లియునుదండ్రిదైవంబుదగి నగురుడ। నీవెయాధారుడవు కావనీవకావె॥ రు॥౮౧॥ నీవాడనన్నను నెనరువు ట్టదుగదా। నేనేమిసేతునోనిగమవేద్య। శరణుజొచ్చితినన్నగరుణగల్గదుగదా యేమిపాపముకానియీశవినుత। చాలదీనుడనన్నజాలిలేదాయెగా। యేమికా ఠిన్యమోకామజనక। కావుమటన్నగ్రీగంటజూడవుగదా। యేమిగుండాతనంబో మహాత్మ। కల్పతరువివ్వవలెగాని కావ్యములను। గాంచనంబిచ్చునేపేరెకాక భువిని॥ రు॥౮౨॥ హరికృపారససద్గహరిసదాసహచర। హరిసుతాపాపేభహరి సమాన। పదభవగంగయాపదనీలమృదుగూఢ। పదశయానా వియత్పదప్రకా శ। పతితపావనరమాపతిభారతీసతీ। పతిసన్నుతాజగత్పతిజితారి। దరతుల్యా క్షరసుందరరూపలావణ్య। దరదబ్జనేత్రమందరధరధర। సామగానవినోదయ దేమివాద। మాయనుగ్రహమేరాదమఱువలేద॥ రు॥౮౩॥ మాధవాయాదవామ లకులాగ్రణినన్ను। సాదవాభారంబునీదెవాద। శ్రీధరాభూధరశ్రీశైర్యలౌకి క। బాధరాకుండనేర్పఱచరాద। వెన్నుడాకన్నడవెఱపుగాజేసెదా। యెన్న డాకరుణించుటెపుడుకాద। యందమాచందమాయందవీవుండియు। విందుమా తండ్రినావెతలగాధ। యోగిహృద్ధ్యానగమ్యసద్యోగమునను। దొరికితివిదండివే ల్పువుతోయజాక్ష॥ రు॥౮౪॥ నీకొల్వుకూటంబుశ్రీకరవైకుంఠ। పదముగాసదయా త్మకదనభీమ। నీవరవిశ్రమస్థావరంబంభోధి। మధ్యస్థలముగదామదనజనక। నీదు

ర్యంకంబునిరతంబునసహస్ర। ఫణఫణియగుగదా పద్మనాభ। నీవ్యాపకముజూ నిఖిలలోకప్రపూర్ణముగదా చామీకరవరచేల। నిన్నుమనసారసేవించునియమతుల। భాగ్యమేభాగ్యమౌగదా యోగ్యచరిత॥రు॥ ౭౫॥

బృందావనవిహారసుందరీజనమార। యిందిరాహృచ్చోరసందియంబు। నీనెంతైననుజేటగాబయిచేయి। గానుందువెట్లంటివేనివినుము। సకలసృష్టినిజేయజాలిజాణగనొప్పు। తాతకెతాతవైతనరలేద। సర్వరత్నాశ్రయస్థానమై పొగడొందు। మామకేమామవై మసలలేద। యేమినీచర్యచోద్యమౌ కామజనక। తఋగదెన్నాళ్ళు నుడివినదైత్యదమన॥రు॥ ౭౬॥ చక్కెరవిల్లంది జమిలిముకారులుల। నారినినెక్కిడినాదమెసగ। ఝుంఝుమ్మనుచుమ్రోవసారిదిశారికలును। పికశుకాదికసేనపెంపుమీఱ। నొగివసంతాబ్జులౌతగునెచ్చెలులుగూడ। నడవమారుడుబయల్వెడలితాను। హుంకరించుచుబహుఝుంకారయుతముగా। పంచబాణములసంధించివేసి। లోకమునుమోహవారిధిలోనముంచు। నతడులేకన్నసద్యోగులవరెజనులు॥రు॥ ౭౭॥ వేదచతుష్టయవేదులౌపండితు। ల్సకలశాస్త్రప్రజ్ఞప్రకటమతులు। సర్వకలాభ్యాస సమధికధీయుతు। లతిలాఘవంబుగా నతులపొందు। నిందింపటంచుననీతిగామాటల। జెప్పగానేర్పరు ల్ధిటినిగల్గు। వస్తుజాలంబులోవనితకన్నునుబహు। రమ్యమౌనదిలేదు రాణమెసగ। నట్టిదానినిత్యజియింపనట్టియెవడు। సైచగలడుర్విలోహరిశౌరికృష్ణ॥రు॥ ౭౮॥ బాల్యంబునను దోటి బాలురతోగూడ। నాటపాటలగాలహరణమగును। యౌవనంబునబ్రస్ఫుటాంభోరుహాక్షుల। గలసివర్తించగా గడచుప్రొద్దు। కౌమారమందునగలుగుసుతాదుల। లాలనంబులనుదినాళిదాటు। వార్ధికంబునమహావ్యాధిపీడలచేత। ఘటమెప్పుడోజారుజీటుకమసగ। ననుచుజూచిననినుగొల్వనగునెయెప్పుడు। నరుడుతెంపుననినుదృష్టిగురినిడవలె॥రు॥ ౭౯॥ కండచక్కెరకన్న కదళీఫలరసాల। ఫలసారములకన్నబహుమధురము। పానకంబునకన్న తేనె కన్ననుమంచి। పనసతొనలకన్నబహుమధురము। ఖర్జూరమునకన్నగణనమీఱెడిద్రాక్ష। ఫలములరుచికన్న బహుమధురము। చెఱకుముక్కలకన్న జెల్వుగాగాచిన। పాలకన్ననుమించుబహుమధురము। నీదునామముకేశ వానిశ్చయముగ। నమృతమౌసుమ్ము గ్రోలగానఘవినాశ॥ రు॥ ౮౦॥ కరుహామిత్రుండును కరుహాశత్రుండును। వలకన్నుడాకన్నువరదనీకు। భుజగహారుండును భుజగహరుండును। నాప్త్రుండువాహనంబనఘనీకు। కమలవాసినియును కమలాసనుండును। సతియునుసుతుడునుశౌరినీకు। తులసీవనంబును తులసీదళంబును। సంచారమర్చనసామినీ

కు॥ పనుపడవన్నింటగననన్నుగన్నతండ్రి।ప్రవిమలాత్మయశోదాత్మజవరశీల॥ రు॥ ౮౧॥ నాపాణులతికఠినంబులౌనీమృదు। పదములొత్తుదమన్న బసకిరావు। నా వచనంబులునాపరుషంబులు।నినుసరసముగవర్ణించదగవు। నాహృదయంబంత నాగాఢమూఢంబు। చెలువుగానినువిమర్శింపలేను । నాదుభావంబంటినాయ తికుటిలంబు। నినుజాలప్రేమించగోనదుపూనెద। అన్నివిధములహీనుండనయ్యె మెట్లు। లాదరింతువాయన్నిటి కగుదువీవ॥ రు॥ ౮౨॥ అవ్యక్తనీమహాయస్వభావై సహాయుడైన। గనుగొనసేరరుగాఢునాంగ।అక్షరనీఘనంబహిరాజువేయినోళ్ళ। వినుతించనోపడు విహగవాహ। అభవనీభవ్యగుణాళి యిట్టివియని।నాక్రుపవ్వ జాలవెవ్వందుదేవ। అజితనీసచ్చారిత్ర్యమధికో జ్వలాగ్నివై। దరిజేరనీయ జేయ రిమహాత్మ।తలపనుత్కృష్టమవుగాప్రతాపమందు।సత్యపాధామయమకులసా ర్వభౌమ॥ రు॥ ౮౩॥ డింభకుండొకడు బంభరాన్వితములౌ। తోవలదమ్మ లగన్నుగవనుజూచి। ముచ్చటగాసారమునలోతుదెలియక। వాటికైడిగియం దుబాటవమున। మునకలువేయుచున్నగనిఘనసంసార। మాయభోగేచ్ఛలమగ్న డనయి। మోహలతానీకమునదగులొంటిని। వాసుదేవాచ్యుతావనజనాభ। యుద్ధరింపుముకరుణా సమృద్ధినన్ను। భక్తచింతామణీలోకపాలశార్ఙ్గి॥ రు॥ ౮౪॥ జగమునందునగల్గుజన్మలలోపల। మనుజజన్మంబు సమ్మానితంబు। అట్టి జనులలోన నగ్రజాతుండయి। పుట్టుటజాలగా బూజితంబు। అట్టిబ్రాహ్మణు లలో నధికుండునాజని। పండితుండైయుండబహుఘనంబు। అట్టిధీమలయందు నఖిలాశలనుబ్రకా। శించ గాగవియాటమంచియశము। అట్టికవిసత్తములలోన నలఘుమహిమ। నీదుదాసుండుగాగనన్నిటికిదొడవు॥ రు॥ ౮౫॥

బర్హిబర్హావతంసార్హదాశార్హగో। వర్ధనధరధర పార్థమిత్ర। ఎవడురా తినినాతినవలీలజేసెనో। యచ్చెరువైయొప్పనవనిలోన। నెవడజగరమునునె ఖమితోదివ్యదే। హగనొనరించె మహితసులీల। నెవడుపండితులను నేర్పడం గనుబ్రహ్మ। పదమును జేర్చును సదయమతిని । నట్టియోగైకశీలుండవయ్యనీ వు। నీకునీవేయగుదుసాటినెఅతనమున॥ రు॥ ౮౬॥ శివిసజామీఖుండు పుట్టినప్ప టినుండి। పాపవర్తనములబ్రబలుచుండి। నాలవకులజయానాతినుద్వాహనై। దానియందుననె సంతానముగని। నీభక్తినేమియునెఱుగకుండుచువట్టి। మూ ఢుడుగానుండి మోదమలర। దనయంత్యకాలమునను తనయుండైన। నారా యణునిబిల్వనంతలోనె। యసమమోక్షంబు నిచ్చితివహహనీవు। కనికరమున కుగనివనియనగదగవె॥ రు॥ ౮౭॥ కువలయంబున సదాగురుతరంబుగభూమి।

పురలరావించి హెచ్చరికనీఁ। వత్సయుతములుగా వరగోవ్రలనుదాన। వి
ప్రచునహుషుండుమిగులఁగీర్తి। బడయుచునాకనాథుబాడబునాకనిచే। శాపం
బవడయుచు సరగదాను। నూసరవెల్లియైయుండగానతనికి। నిజదేహమిడిక్రి
పనేలినావు। పరగనాపన్నజనులకు ప్రభుడవగుచు। గల్పవృక్షంబుపగిదిని ప్రా
బదయ్య॥ రు॥ ౮౮॥ సౌందర్యమునసీవు సంజితాంచితకోటి। నవమల్లికాబా
ణుడవుశుభాంగ। ధైర్యంబునను నమృతాంధోచలప్రతి। మానుండవగుదువో
మధువిదారి। గాంభీర్యమందునగల శపాథోరాశి। సముడవౌదువుగదా విమ
లచరిత। సదనుగ్రహంబున చంద్రశేఖరునికి। న్ననునధికుండవు వినుతసుగుణ।అ
న్నిటికిదగినవాడవు పన్నగాధి। నాథపర్యంకశాయి యనాథనాథ॥ రు॥ ౮౯॥
సోమకనామకాసురుడు వేదంబుల। ధాతనుభంగించితస్కరించి। యంభోధి
లోపలగుంభనగాడాగి। యుండవెంటాడించియుక్తినీఁ। బాఠీనరూపంబుబా
టిగాధరియించి। యాదుష్టుదనుమాడి యతులశక్తి। జేజేలుమేలుమెచ్చిస్తోత్రంబ
ఒంచును। సైవారములుసేయ ఘనమునీంద్రు। లొగినుతింపగబ్రహ్మకునిగమ
ములను। మఱలనొసగితి వికదసమ్మదమెలర్ప॥ రు॥ ౯౦॥ క్షీరవారాశినిజెల్వ
గాభాండంబు। తనరమందరము మంథానముగను। రహనహీనసిదగరజ్జువు
గాజేసి। ఘుమఘుమార్భటితోడసుమనసులును। గవిశిష్యులనుగూడకడుమోద
మునమథి। యించగాభూధరంబించుకైన। నబ్ధిలోమునుగక నాగియుండగదా
ని। క్రిందగచ్ఛపరూపునొందియుండి। దేవతులకెల్లనానందమావహిల్ల। జేసితి
వటంచుబ్రఖ్యాతి చెన్నుమిగులు॥ రు॥ ౯౧॥ విశ్వవిశ్వంభరవేడుకతోజాప। చు
ట్టగాజుట్టిచేబట్టితాను। పాతాళజగమున బహువేగముగజేరి। తగహిరణ్యా
క్షుండుదాగియుండ। రాజితశక్తివరాహరూపుడవై య। తనిగన్గొనియమిత
ప్రతాప। బలపరాక్రమముల బలముగాజూపించి। సంగరంబునవానిసంహ
రించి। తొంటిరీతినిజక్కగాబంటవలతి। నుంచితివికాదె తవమహత్త్వంచవద్ద
మో॥ రు॥ ౯౨॥ ప్రహ్లాదభక్తుండు భవ్యంబుగానిన్ను। బుద్ధివిశేషతబొగడుచుం
డ। నోర్వలేకను దండ్రియురుగాఢబాధల। బెట్టసానుగ్రహవీక్షణమున। నర
సింహమూర్తివైసురవిద్విషహిరణ్య। కశిపునివధియించిఘనమునీంద్ర। యాశీ
ర్వచనఘోషలలరగా మ్రోయంగ। సకలవాద్యంబులుసందడింప। దానుపట్టా
భిషిక్తుగా జేసిప్రోచి। సకలలోకంబులకు ప్రీతిసల్పినావు॥ రు॥ ౯౩॥ బలిచక్రవ
ర్తినిబాదత్రయంబగు। పరిమాణభూధానమరుదుగాను। యాచించియొండదు
గాకసమంతట। గప్పియింకొకదానిగప్పిభూమి। నంతద్వతీయాంఘ్రినతనియా

దలనుంచి। బంధించిచాలశుభంబుమీఱ। శతమన్యునకఖండసర్వాధిపత్యంబ
దయజేసిమన్నించి భయముదీర్చి। వేలితివివామనుండవై వేమినీవు। ప్రజ్ఞ
లయావజేయునో ప్రాజ్ఞవినుత॥రు॥౯౪॥ జమదగ్నిసుతుడవై క్షత్రియాటవి
తు। తారధారనుగొట్టిపౌరుషమున। పునకలచేస్వర్గమునకు సోపానము।
ట్టిజగమునందు ఘనము మెఱయ। కార్తవీర్యార్జునుఖండించినీదీక్ష। నెగ్గించ
కొనిసదానేర్పుమీఱ। స్థిరమయినిజమూర్తి చెల్వొప్పచుండగా। సంచరించుచుం
నుందువంచితముగ। పరశురామావతారకృపావిశాల। పాపవిచ్ఛిద్రసమ్యక్ప్ర
తాపరుద్ర॥రు॥౯౫॥

దశరథాత్మజుడవై తాటకిదూటాడి। గాధేయుసవనంబుగాచిపిదప।శి
వునివిల్లువిరచిసీతనుబెండ్లాడి। భార్గవరామునిభంగపఱచి।వనవాసమునకేగివ
నితనుగోల్పోయి। వాలినినొకకోలగూలనేసి।సుగ్రీవుచెలిమిదశగ్రీవుబరిమార్చి।
లంకవిభీషణలబ్ధజేసి।తగగజాయాసమేతుడవగుచయోధ్య। ఖ్యాతిబాలించితివని
ప్రఖ్యాతిగలదు॥రు॥౯౬॥కుందమందారేందుసుందరాంగముగల్గి। యలరగాగట
నల్లవలువగల్గి। హలముతోగూడినహస్తాంబుజముగల్గి। కలితతాళధ్వజాంకం
బుగల్గి। ముసలంబురెండవముద్దుకేలనుగల్గి। భార్యగారేవతీభామగల్గి।
పోలుపుగా యశముతోబోల్చబడుటగల్గి। బలరామనామంబుబరగగల్గి।వె
న్నునకునన్నవై చాలవన్నెకెక్కి। యనిప్రలంబాసురునిగొట్టినట్టిజెట్టి॥రు॥౯౭॥

త్రిపురాసురుల సంహరించగాశివునకు। నంబకరూపుడవగుచు వా
రి। సతులపాతివ్రత్యసన్మార్గభంగంబు। గావించిభువిలోనఘనముమించ।
బౌద్ధరూపమునబ్రబుద్ధుడవై జగ। న్నాథంబునవెలసినాయమరయ। నాగస
ర్వంజగన్నాథంబటనునుడి। నిశ్చయంబుగనిల్పినిఖిలవర్ణ। ములను నేకంబుగా
జూతుసలలితముగ॥ నీదుసంగతిదలపోయనేరరెవరు॥ రు॥౯౮॥ కలియుగాంత
మునదుష్కరముష్కరతురుష్క। జాతంబుగుమిగూడినీతిలేమి। స్వేచ్ఛగావిహ
రించితుచ్ఛులై కులముల। సంకరంబులుసేయశంకలేక। నతివేగముననునీవత్యు
ద్భుతంబుగా। గలికిరూపమునవారలఖిలులద్రుంచి। ధరబవిత్రనుజేసివరకృతయు
గధర్మ। మావహిల్లగనప్పుడమలగతిని। నల్పుచువనల్పగుణమణిసాంద్రచంద్ర।
భాస్కరాక్షద్వయాభక్తపాలశీల॥ రు॥౯౯॥ రాకానిశానాథరమణీయబింబం
బు। బరిహసించుముఖంబువరలుచుండ। నంభోజపత్రసత్సౌభాగ్యగౌరవం। బడ
గించుచున్నట్టియక్షులలర। మోహీకృతసమస్తభువనమైరమ్యమై। చంద్రికగేరు
హాసంబుగులుక। ఘనఘనాఘనమహాకాంతలక్ష్మినిరి। సించువేణీఘృణిమించు

శ్రీసంతానగోపాలశతకము.

...డా నమృతమంత జగన్మోహనావతార। మెత్తిపంచితి చతుర్భుజు...లు మేలు॥రు॥౧౦౦॥

ఏయదిత్వన్ముఖవాయువచేతను। పూరింపబడునుసంపూర్ణము। గనునేయదిపటుతరాత్మీయనాదముచేత। నసురులదర్పంబునణగజేయు। నేయదినిజకాంతి హెచ్చుగాగాన్పడ। శశికోటిశుభ్రమైచాలమెఱయు। నేయదిజగముననింపు పెంపొందగా। బాంచజన్యంబనబరగుచుండు। నట్టిశంఖంబుధరియించిగట్టివాడ। వగుచులోకంబులేలగానఘవిదారి॥రు॥౧౦౧॥ ప్రస్ఫురత్సత్సహస్రారశిఖాళిచే। బటుతీవ్రమయికనుపట్టునెద్ది। నిర్జరపరిపంథినిచయప్రాణానిల। వరగూఢపాత్తనబడునునెద్ది। యుద్యద్ద్యుతినిబూడనుగ్రతరంబుగా। గోటిసూరులగోటుగొట్టునెద్ది। యాహ్వయంబునను బ్రఖ్యాతిగారహిమీఱి। ఘనసుదర్శనమనజనునునెద్ది। యట్టిచక్రంబుజేబూనియతులశౌర్య। ధైర్యగాంభీర్యయుతుడవై తనరుచుండు॥రు॥౧౦౨॥ ధగధగద్ధగితకాంతకనకమయమయి। పెల్లుగారుచివిలసిల్లుచుండు। నావితేయాలయాహార్య సన్నిభముగా। విస్తారసారమై వెలయుచుండు। దైత్యకులంబును దఱుచుగానిర్మూల। మొనరింపగారణంబుగనునుండు। కౌమోదకియనంగగణనమించెడియుక్తమయిననామంబుననలరుచుండు। నట్టిగదగదకరమునబట్టుదెపుడు। కుందకోరకరదనవై కుంఠనాథ॥రు॥౧౦౩॥ రణరంగమందునరుఁగోసురానేక। కంఠంబులనుద్రెంచిగరిమమించి। తచ్ఛోణితముచేతదడవంగబడినట్టి। చకచకచ్ఛవితోడసంయుతమగు। నిజధారపరులకునిజముగాభయమున। గల్గజేయుమనుండఘనతరముగ। నందకంబనియెడినామంబుచేనొప్పి ప్రకటవిఖ్యాతిచేబ్రబలుచుండు। ఖడ్గమునుహస్తమునదాల్తుకమలనయన। మహితభాస్కరమండలమధ్యవర్తి॥ రు॥ ౧౦౪॥ ఎద్దానిజ్యానాదమేర్పడవిననైన। బరిపంథిముఖులకెల్లబ్రమదమణచి। బూర్వదేవతలకుబొడమునుదుఃఖంబు। దుశ్శకునంబులుదోచుచుండి। ఏదానివల్లనునెడతెగకుండగా। శరపరంపరలవర్షంబుగురియు। శార్ఙ్గంబునాగను జక్కగాదగినట్టి। పేరుచేనికిగల్గుపృథ్వీలోన। నట్టిధనువుచాణినిబట్టినట్టి। ప్రోడదీనులపాలిటితోడునీవు॥రు॥౧౦౫॥

ఘంటసాలాన్వయకంధిశశాంకుండు। సాధువిద్వజ్జనసన్నుతుండు।

శ్రీసంతానగోపాలశతకము.

శ్రీతావనసుభావైకగణ్యుండును। నఖిలమానితసుగుణాకరుండు। సతతధర్మాన్వితమతియుతుండనఘుండు। ప్రవిమలశీలుండు వరచరితుడు। భవదర్చనాపరవశుడుశ్రీవీరభ। ద్రామాత్యశేఖరుడమితయశుడు। గోరిప్రేరింపనానేర్పుకొలదిదీని। గూర్చియర్పించితినినీకు కుధరధారి॥రు॥ ౧౦౮॥

నందివాడకులాంబుధీందుడౌసుబ్బరా। యామాత్యునకునచ్చమాంబసాధ్వి। కినినందనుడయశోధనుడనువేంకట। సుబ్బరాయాఖ్యుడసుజనహితుడ।నిర్మలబుద్ధిచేనీమీద నూటిపై। యెనిమిదిపద్యముల్జనులుమెచ్చ। జెప్పితిననుగన్నయప్పయొప్పులకుప్ప। తప్పులమన్నించిదయనునించి। కామ్యములనిచ్చిప్రోవుమాకనకవసన। దాసుడనుసుమ్ముజాలంబుదగదురమ్ము॥రు॥౧౦౯॥

మంగళంబఖిలసన్మానిభరణదక్ష। మంగళంబుకవీంద్రమాన్యరక్ష।మంగళంబజ్జాప్తమహనీయఘనతేజ।మంగళంబింద్రాద్యమర్త్యపూజ।మంగళంబతులశతాంగీకృతాండజ। మంగళంబతిశౌర్యమధితదనుజ। మంగళంబుహిరణ్యామహిధరసమధీర। మంగళంబాభీరిమానచోర। మంగళము పుండరీకాక్షమారజనక-మంగళమునీకుకౌస్తుభమణ్యురస్క॥రు॥ ౧౧౦॥శ్రీశ్రీశ్రీ-

శ్రీ సం తా న గో పా ల శ త క ము.

సం పూ ర్ణ ము.

హాన



దేశోపకారి.

ఇది ప్రతి ఆదివారమునను ప్రకటింపబడును- ఇందు ప్రపంచములోని యావద్వృత్తాంతములును, ఫోర్టు సెంటుజార్జి గెజటు విషయములును, మరియు నీతిమతాచార వ్యవహారవిషయములును, ఇంక దేశక్షేమమున కుపయుక్తములగు అనేకాంశములను జేర్చి ప్రకటింపబడుచుండును.

ఇది దేశక్షేమమునకై ప్రకటింపబడుచుండుటవల్ల యెంతమాత్రము చందాధనమపేక్షింపకనే పోస్టుఖర్చునిమిత్తము వారమునకు అర్ధణా చొప్పున సంవత్సరమునకు మొత్తముగా రు౧—[illegible]—౦ పంపించిన వారికందరికిని పంపించబడుచుండును.

కావలశినవారు,

మ-రా-శ్రీ- తెలుగులావర్తమానిమానేజరు-

ద్రామరాజు-శివరామయ్యగారు ఏలూరు.

గోదావరిజిల్లా అనివ్రాయవలెన